ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పంటల దిగుబడి పెంచడానికి రైతులతో శాస్త్రవేత్తలు ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరుచుకోవాలని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

2. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందుగా ప్రభుత్వం వచ్చే ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

3. నీట్ యూజీ పేపర్ లీక్ కి సంబంధించి సిబిఐ మరో ఇద్దరు వ్యక్తులను ఈ రోజు అరెస్ట్ చేసింది.

4. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరు గురించి ఎటువంటి సందేహాలు లేకుండా స్పష్టత ఇచ్చేందుకు ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలు జారీ చేసింది.

**CHOUHAN:**

పంటల దిగుబడి పెంచడానికి రైతులతో శాస్త్రవేత్తలు ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరుచుకోవాలని కేంద్ర వ్యవసాయం , రైతు సంక్షేమం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూ ఢిల్లీలో ఈరోజు జరిగిన భారత వ్యవసాయ పరిశోధనా మండలి 96వ స్థాపన దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే శాస్త్రవేత్తలు, విశ్వ విద్యాలయాలు , కళాశాలలు, కృషి విజ్ఞాన కేంద్రాలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యాంశమని, వ్యవసాయ రంగంలోనే కాకుండా మత్స్య, పాడి రంగాల్లో కూడా స్వయం సమృద్ధి సాధించిందని కేంద్ర మంత్రి చెప్పారు.

**NSD**

**ALL PARTY MEET:**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకి ముందుగా కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది . పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేలా చూసేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ప్రభుత్వం ఈ సమావేశంలో కోరనుంది . పార్లమెంట్ తొలి బడ్జెట్ సమావేశాలు ఈనెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు జరుగుతాయి. జులై 23వ తేదీన కేంద్ర బడ్జెట్ను సభకు సమర్పిస్తారు. మూడవ పదవీకాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సమర్పిస్తున్న తొలి బడ్జెట్ ఇది. గత నెల పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వం విధానాలు భవిష్యదభిముఖంగా రూపొందిస్తున్న ప్రణాళికలు దార్శనికతను ఈ బడ్జెట్ ప్రతిఫలిస్తుందని పేర్కొన్నారు.

**NSD**

**JAISHANKAR-MAURITIUS**:

మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు మారిషస్ ప్రధానమంత్రి ప్రవీణ్ కుమార్ జగనాథ్ ను పోర్ట్ లూయిలో కలుసుకున్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు ఆయన మారిషస్ ప్రధానమంత్రికి తెలియచేశారు. భారత్, మారిషస్ మధ్య ప్రత్యేక సుదీర్ఘ భాగస్వామ్యాన్ని సమీక్షించి వారిద్దరూ ఈ సంబంధాలను మరింత విస్తృతపరచాలని నిర్ణయించారు. రెండు దేశాల మధ్య సమన్వయం మరింత కొనసాగి పటిష్టం కావాలని తాను భావిస్తున్నట్లు డాక్టర్ జయశంకర్ చెప్పారు . ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు 12 హై ఇంపాక్ట్ సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు . అంతరిక్ష సహకారం జాతీయ కరికులం రీసర్చ్ అభివృద్ధి సంస్థ మొదలైన వాటి గురించి సంతకాలు జరిగిన ఒప్పందాలను వారు పరిశీలించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఏడవ తరం మారిషస్ పౌరులకు ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా కార్డులను పంపిణీ చేశారు. మారిషస్ ఆధునికత ప్రగతి వైపు సాగిస్తున్న ప్రయాణం పట్ల భారత్ కూడా కట్టుబడి ఉందని బహుళ పార్శ్వాల ద్వైపాక్షిక

సంబంధాలను మరింత పటిష్టం చేస్తామని జయశంకర్ తెలియజేశారు. విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తాను సందర్శిస్తున్న తొలి దేశంలో మారిషస్ ఉందని రెండు దేశాల మధ్య ఉన్న చిరకాల మైత్రికి ఇది సంకేతం అని ఆయన అన్నారు.

**NSD**

**PREZ - SUPREME COURT JUDGE**:

Justice N. Kotiswar Singh జస్టిస్ R. Mahadevan లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీమ్ కోర్టు జడ్జీలుగా నియమించారు. Justice N. Kotiswar Singh ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లడాఖ్ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా , Justice R. Mahadevan ప్రస్తుతం Madras High Court న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ న్యాయమూర్తులు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వారి నియామకం వర్తిస్తుందని న్యాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియచేసింది.

**NSD**

**INDIA- UN-SDG**:

యునైటెడ్ నేషన్స్ నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ కృషి ఎంతగానో ఉందని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బెర్రీ అన్నారు. యునైటెడ్ నేషన్స్ లో ఉన్నత స్థాయి రాజకీయ వేదిక సమావేశంలో మాట్లాడుతూ ఆయన సుస్థిర అభివృద్ధికి సమ్మిళితమైన పెరుగుదలకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు భారత్ ఇంతవరకు భౌతిక డిజిటల్ మౌలిక సదుపాయాలను అందరికీ అందుబాటులోకి తేగలిగిందని సామాజిక భద్రతా కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకొని మోసాలు లేకుండా మహిళల భాగస్వామ్యం పెరగడం పైన అతి తక్కువగా అభివృద్ధి చెందిన పాలన పరిధిలో కూడా అన్ని రకాల సౌకర్యాలు అందేలాగా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతర ప్రమాదాలను ఎదుర్కోడంలో మన స్పందన మెరుగైందని ఆయన చెప్పారు ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రతి స్థాయిలోనూ రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య అధికారాల బదలాయింపు సజావుగా పద్ధతిగా జరిగే వ్యవస్థలో ఈ ప్రగతి సాధించామని ఆయన చెప్పారు. 2030 నాటికి నిర్ణీత లక్ష్యానికి ముందుగానే ఒకటి పాయింట్ రెండు లక్ష్యాన్ని

చేరుకునేందుకు భారత్ ముందుకు వేగంగా సాగుతోందని బహుళ కోణాల్లో పేదరిక సూచీలో మనం ఈ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నమని ఆయన చెప్పారు.

**NSD**

**CBI- NEET ARREST**:

నీట్ యూజీ పేపర్ లీకేజీ కేసుకి సంబంధించి సిబిఐ మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసింది జార్ఖండ్ లోని బొకారో నివాసి అయిన ఒక వ్యక్తిని పాట్నాలో అరెస్టు చేశారు . నీట్ యూజీ పరీక్ష పత్రాన్ని హాజరీ బాగ్ లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి చెందిన పెట్టె నుంచి దొంగలించినట్లు అతని మీద ఆరోపణలు ఉన్నాయి . హజారీబాగ్ కి చెందిన మరొక నిందితుని కూడా అరెస్ట్ చేశారు. ఈ ప్రశ్న పత్రం చౌర్యంలో మొదటి వ్యక్తికి అతను సహాయపడినట్లు తెలుస్తోంది . ఇంతవరకు సిబిఐ నీట్ యుజి పేపర్ లీకేజీ కేసుకు సంబంధించి 14 మంది నిందితులను అరెస్టు చేసింది. జార్ఖండ్ లోని హజారీబాగ్ కి చెందిన ఒక స్కూలు ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు . సిబిఐ వివిధ రాష్ట్రాల పోలీస్ దళాలు ప్రశ్నాపత్రాల లీకేజ్ కి సంబంధించిన భారీ కుంభకోణంపై దర్యాప్తు జరుపుతున్నాయి . నీట్ వంటి పోటీ పరీక్షలకు సంబంధించి ఈ ప్రశ్న పత్రాలు లీక్ అయినట్లు వివిధ ప్రదేశాల్లో ఆరోపణలు వచ్చాయి . నీట్ యూజీ పరీక్షను అండర్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సులో ప్రవేశం కోసం నిర్వహిస్తారు.

**NSD**

**EC-EVM SOP**:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల Burnt మెమరీ తనిఖీకి సంబంధించి ఎన్నికల కమిషన్ ఈరోజు కొత్త నిబంధనలను జారీ చేసింది. అభ్యర్థులకు మరింత విస్తృతంగా ప్రత్యామ్నాయాలు కల్పిస్తూ ఈ కొత్త ఎస్ఓపి జారీ చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరుకు సంబంధించిన సందేహాలను పూర్తిగా తొలగించేందుకు ఈవీఎంల లో VVPAT లలో ఉండే శాశ్వత మెమరీ అంటే Burnt మెమరీకి సంబంధించిన తనిఖీ నిమిత్తం ఈ కొత్త నిబంధనలు జారీ చేశారు. ఏ పోలింగ్ కేంద్రాన్నించైనా బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి పాట్లను తమకు నచ్చిన వరుసలో తనిఖీ చేసేలాగా అభ్యర్థులకు శాసనసభ నియోజకవర్గాల్లో కొత్త ప్రత్యామ్నాయం

కల్పించారు ఏ వరుసలో నైనా 1,400 ఓట్ల వరకు మాక్ పోలింగ్ చేస్తే అవకాశం కూడా కల్పిస్తారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో దాగి ఉన్న రహస్య వ్యవస్థల ద్వారా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో మార్పులు చేయవచ్చునన్న భయాలను తనిఖీల ద్వారా పూర్తిగా తొలగించగలుగుతామని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

**NSD**

**JUSTICE REDDY:**

BRS హయాంలో విద్యుత్ రంగంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై నియమించిన విచారణ సంఘానికి నేతృత్వం వహిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి ఈరోజు పదవికి రాజీనామా చేశారు. జస్టిస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేయడంతో ఆయన నిష్పాక్షికతపై సందేహాలు కలిగాయన్న అంశంపై సుప్రీంకోర్టు అసమ్మతి వ్యక్తం చేయడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో బిఆర్ఎస్ అక్రమాలకు పాల్పడిందని వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొక పేరు సూచించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు దాఖలు చేసిన అభ్యర్థనను విచారిస్తున్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది

**NSD**

**IMD – FORECAST**:

రానున్న అయిదు రోజుల్లో గోవా మధ్య మహారాష్ట్ర , గుజరాత్, కర్ణాటక, కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది . తెలంగాణ కోస్తా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ , ఛత్తీస్గఢ్ , ఒడిశా , నాగాలాండ్ , మణిపూర్ , మిజోరం , త్రిపుర , తమిళనాడులో కూడా భారీ వర్షాలు కురవచ్చు. ఉత్తరప్రదేశ్ లోని 17 జిల్లాల్లో 1,500 గ్రామాలు వర్షం కారణంగా వరదల కారణంగా ప్రభావితమయ్యాయి. బరేలి ఫిలిభీట్ షాజహాన్పూర్ లో పట్టణ ప్రాంతాల్లో కూడా వర్షం వరదల ప్రభావం ఉంది . ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ ఈరోజు పరిస్థితిని సమీక్షించి 24 గంటల్లోపుగా వరద బాధితులకు సహాయం

అందించాలని ఆదేశించారు . పంట నష్టాలు , వరదల వలన నష్టం ఆస్తి నష్టాలు ఎదుర్కొన్నవారికి తక్షణం ఆర్థిక సహాయం అందించాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**NSD**

**PKM EP-1 16.07.2024**

**CHOUHAN - AGRICULTURE PRODUCE**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has said that scientists need to come into direct contact with farmers to increase the quantity of produce. Mr. Chouhan said this after inaugurating the 96th Foundation Day of the Indian Council of Agricultural Research in New Delhi. He said that to achieve the targets set by the government, including doubling farmers' income, every component of agriculture from scientists, universities, and colleges, to Krishi Vigyan Kendras to farming land needs to work in unison. Mr. Chouhan said, that even today, half of the country is dependent on agriculture to make ends meet, and it remains the government's top priority. The Minister also highlighted that the country has not only become self-sufficient in grain production but has also achieved unprecedented growth in fishery and dairy production. He said that the government is also committed to making country self-sufficient in pulses and oilseeds as well. He urged scientists to focus on organic farming without affecting the output.

**<><>DURGESH/1548**

**PKM EP-1 16.07.2024**

**ALL PARTY MEET**

Government has convened an all-party meeting on Sunday ahead of the Budget Session of Parliament. During the meeting, the government will seek cooperation from all political parties to ensure the smooth functioning of both the Houses of Parliament. The Budget Session will be held from 22nd of this month to 12th of next month. The Union Budget will be presented on 23rd of July. It will be the first Budget of the Narendra Modi Government in its third term. Last month, while addressing the joint sitting of both the Houses of Parliament, President Droupadi Murmu had asserted that this budget will be an effective document of the government’s far-reaching policies and futuristic vision**.<><><><>DIWAKER/1726**